# జనగామకు పెద్ద పాలేరుగా పనిచేస్తా





రోడ్ షోలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హాజరైన జనం

- ఊసరవెల్లిలా పార్టీలు మారే వ్యక్తి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మరు
- సిద్దిపేట, గజ్వేల్ సరసన జనగామను నిలబెడుతా
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 25 : ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే జనగామ నియోజకవర్గానికి పెద్ద పాలేరుగా పని చేస్తానని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మద్దూరులో జరిగిన రోడ్‌షోలో పల్లా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. 24 గంటల కరెంట్ ఇచ్చే సీఎం కేసీఆర్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులందరికీ గృహలక్ష్మి ద్వారా ఇల్లు కట్టించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తానన్నారు. జనగామ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ దగ్గర ప్రత్యేకంగా నిధులు, కూటిగల్‌కు గోదావరి జలాలు తీసుకొస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం, మంత్రి హరీశ్‌రావు సహకారంతో జనగామ నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్ మాదిరిగా అభివృద్ధి చేస్తానన్నారు. మద్దూరు, ధూళిమిట్ట మండలాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు తెలిపారు. తన స్థానికతపై ప్రశ్నిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గ్రామం కంటే తన పుట్టిన గ్రామమైన షోడశపల్లి జనగామకు దగ్గరగా ఉందన్నారు. నేను జనగామ గడ్డ బిడ్డనేనని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఊసరవెల్లి సిగ్గుపడేలా పూటకో పార్టీలో చేరుతూ కండువాలు మార్చుతున్నాడని విమర్శించారు. కండువాలు, జెండాలు మార్చే వ్యక్తికి ఓటేస్తే మోసపోతామన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఆదివారం ఎమ్మెల్యేగా పేరుందని గుర్తు చేశారు. ఈ ఐదు రోజులు బీఆర్ఎస్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, ఎంపీటీసీ బొప్పె కనకమ్మానాగయ్య, బీఆర్ఎస్ మైనార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఖాజా ఆరీఫ్, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు తాడెం శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య, బీఆర్ఎస్వై మండల అధ్యక్షులు గూడ రవీందర్‌రెడ్డి, బడుగు సాయిలు, మహిళా విభాగం అధ్యక్షురాళ్లు పోగుల మమత, కర్ర అరుణ, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు పాకాల కిరణ్‌కుమార్, మాచర్ల రఘు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దామెర మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, మాజీ ఎంపీటీసీ భూర్గు నర్సింహులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాత్‌పల్లి యూత్ సభ్యులు

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : కుకునూరుపల్లి మండలం మత్‌పల్లికి చెందిన 30 మంది యూత్ సభ్యులు సర్పంచ్ బచ్చలి మహిపాల్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కృష్ణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజలింగం, మసూద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



అనురాగ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రైవేట్ బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ అసోసియేషన్ సభ్యులు

## బీఆర్ఎస్‌లో చేరిక

చేర్యాల, నవంబర్ 25 : ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రైవేట్ బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో 40 మంది అనురాగ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రచారం కోసం వెళ్లే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఇన్నారెడ్డి, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ అర్బన్ : ఆటో డ్రైవర్లకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్‌లో కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఆటోడ్రైవర్లు

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

గజ్వేల్, జనగామ నియోజకవర్గాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాకులు ఇంటింటి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పలు కుల సంఘాలు మద్దతు తెలిపాయి. గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు, కార్మికులను బీఆర్ఎస్ నాయకులు కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇతర పార్టీకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండపాక : సీఎం కేసీఆర్‌కు మద్దతు ప్రకటిస్తున్న మైనార్టీలు



కొండపాక : సీఎం కేసీఆర్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



జగదేవ్‌పూర్ : రాయవరంలో ప్రచారం చేస్తున్న దేవీరవీందర్



గజ్వేల్ : పిడిచేడ్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మల్లేశం



గజ్వేల్ : అహ్మదీపూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్



కొండపాక : మద్దతు పత్రం అందజేస్తున్న కురుమ సంఘం నాయకులు

## మాదిగలంతా బీఆర్ఎస్ వెంటే..



సమావేశంలో మాట్లాడుతున్నరాజేందర్

చేర్యాల, నవంబర్ 25 : మాదిగలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి భూమిగారి రాజేందర్ అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ బీజేపీకి మద్దతుగా ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి.. కులం, మతం పేరు మీద దాడులు నిర్వహిస్తున్న పార్టీకి మంద కృష్ణ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. మాదిగ ఉపకులాలు, విద్యార్థులు, మహిళలు, దివ్యాంగులు, ప్రజాస్వామ్యవాదులంతా బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ చేర్యాల మండలాధ్యక్షుడు శ్రీరామ్, నాయకులు అఖిల్, మహేశ్, విజయ్, రాజు, అభిలాష్, శ్రీనివాస్, కొండయ్య, అనిల్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఓటు వేద్దాం

చేర్యాల/కొమురవెల్లి, నవంబర్ 25 : 'అభివృద్ధికి ఓటు వేద్దాం.. బీఆర్ఎస్‌కు అండగా ఉందాం' అని కౌన్సిలర్ సతీశ్‌గౌడ్ అన్నారు. చేర్యాల పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కొమురవెల్లి మండల కేంద్రంలో జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు మహేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేర్యాలలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్



కొమురవెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు